# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 211 శుక్రవారం 10- 04 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349


# గత పాలకుల పనులు చూసి నాకే మతిపోయింది



**బాపట్ల, ఏప్రిల్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సుపరిపాలన అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని.. నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో పర్యటించిన సీఎం.. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఎన్నికల్లో చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని సీఎం విమర్శించారు.

**ఆస్తి మీది.. ఫోటో ఆయనది..**

విభజన కంటే వైసీపీ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయని.. దారిలో పెడుతున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో ప్రజల భూములపై కన్నేశారని.. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని మండిపడ్డారు. 'పట్టా పుస్తకంపై జగన్ ఫోటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫోటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు.

**పాస్ పుస్తకాలను తారుమారు చేయలేరు..**

ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతినెలా 9న ఒక ప్రాంతంలో రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తామని.. జులై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. 2027 మార్చి నాటికి కోటి 12లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రికార్డులు మారుస్తున్నామని చెప్పారు. రైతులకు ఇస్తున్న పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరన్నారు. కరెన్సీకి వాడే టెక్నాలజీని పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడామని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశామని సీఎం తెలిపారు. 22ఏ నుంచి మీ భూములు తొలగిస్తామని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. భూ రిజిస్ట్రేషన్ల పద్ధతిలో కూడా మార్పులు తీసుకొస్తామన్నారు. తల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి మనకు ఆదర్శం కాకూడదని సీఎం అన్నారు.

**ప్రజా రాజధాని.. దేవతల రాజధాని.. అమరావతి**

వాలని సూచించారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులు చేసిందని.. ప్రతి దానిపైనా అప్పులు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. ఆనాడు హైదరాబాద్‌ను డెవలప్ చేశానని.. ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్నీ ఆలోచించే రాజధానికి అమరావతి పేరు పెట్టానని

2 లో


## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్
Ph.No: 98497 07349




## మేదినీపూర్, నందిగ్రామ్ బాటలోనే బెంగాల్ అంతా హల్దియా సభలో ప్రధాని మోదీ

**హల్దియా (పశ్చిమ బెంగాల్) ఏప్రిల్ 9:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ హల్దియాలో భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో మార్పు తుఫాను మొదలైందని, ఈసారి బీజేపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఐదేళ్ల క్రితం మేదినీపూర్, నందిగ్రామ్ ప్రజలు మార్పు కోసం ఏ బాటను చూపించారో, నేడు మొత్తం పశ్చిమ బెంగాల్ అదే మార్గంలో నడుస్తోందని ప్రధాని అన్నారు. 'నందిగ్రామ్‌లో గతంలో జరిగిన అద్భుతం, ఈసారి భవానీపూర్‌తో పాటు బెంగాల్ వ్యాప్తంగా పునరావృతం కాబోతోంది' అని ఆయన పేర్కొన్నారు. టీఎంసీ ప్రభుత్వం కేవలం అణచివేతకు, అవినీతికి ప్రాధాన్యం ఇస్తోందని, దీనిని ప్రజలు ఇక సహించబోరని హెచ్చరించారు. ఒకప్పుడు భారతదేశ పారిశ్రామిక కేంద్రంగా ఉన్న హల్దియాలో నేడు ఫ్యాక్టరీలు మూతపడ్డాయని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. 'హల్దియాలో పరిశ్రమలు మూతపడ్డాయి, కానీ చొరబాటుదారులు, నేరస్థుల దుకాణాలు మాత్రం బాగా సాగుతున్నాయి' అని ఆయన విమర్శించారు. బెంగాల్‌ను మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించడానికి బీజేపీ 6 గ్యారెంటీలను ఇస్తోందని ఆయన ప్రకటించారు. అందులో ముఖ్యంగా భయం లేని వాతావరణం, చట్టబద్ధమైన పాలన, అన్ని కుంభకోణాలపై విచారణ, బాధ్యులకు జైలు శిక్ష, 7వ పే కమిషన్ అమలు వంటి హామీలు ఉన్నాయి.

2 లో

## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్: ఈసీ




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాలోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ ఏడాది

2 లో

## రాజకీయ నేతల ప్రవర్తన, పనితీరు యువతకు ఆదర్శంగా ఉండాలి: అయ్యన్నపాత్రుడు



**అమరావతి, ఏప్రిల్ 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రస్తుతం సమాజంలో కనిపిస్తున్న రాజకీయాలను యువత ఏవగించుకుంటున్నారని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. గోవాలో పశ్చిమ ప్రాంత కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సులో స్పీకర్ పాల్గొని ప్రసంగించారు. చట్టసభల్లో రభస చేయడానికి మాత్రమే పరిమితమై.. సభకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకునే ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. వీళ్లు కళ్లేదురుగా కనిపిస్తుంటే యువతరానికి రాజకీయాలు అంటే గౌరవం ఎలా కలుగుతుందని ప్రశ్నించారు. ఈ ధోరణి మారాలంటే రాజకీయ నాయకుల నడవడిక మారాలని సూచించారు. చట్టసభల్లో వారి ప్రవర్తన, పనితీరు ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు. విద్యార్థి దశలో రాజకీయాలకు దాదాపు తెరపడిందని స్పీకర్ తెలిపారు. రాజకీయ ప్రయోగశాలగా ఉండే విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థులు రాజకీయాల్లో ప్రవేశించడం దాదా పు శూన్యం అయిందన్నారు స్పీకర్.

2 లో

## తాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్



అంబేద్కర్ కోనసీమ జిల్లా: జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి పథకాన్ని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. అంతర్వేదిలో రూ. 17.33 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తాగునీటి పథకాన్ని వర్చువల్ విధానం ద్వారా వారిద్దరూ ప్రారంభించారు. అలాగే మల్కిపురం మండలం గుడిమెళ్లంకలో రూ.5 కోట్ల ఓఎన్జీసీ నిధులతో నిర్మించ తలపెట్టిన సురక్షిత తాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణానికీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మహేశ్ కుమార్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, టీడీపీ ఇన్‌ఛార్జ్ గొల్లపల్లి అమూల్య పాల్గొన్నారు.

## మీడియాపై దాడులకు పాల్పడటం సరికాదు: వెంకయ్య నాయుడు



**చిత్తూరు, ఏప్రిల్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ

2 లో

## అంబటి రాంబాబుపై కేసు నమోదు



**గుంటూరు, ఏప్రిల్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై దాడికి యత్నించిన ఘటనలో వైసీపీ నేతలపై వరుసగా కేసులు నమోదు అవుతున్నాయి. నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు అవగా.. తాజాగా గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆంధ్రజ్యోతి ఆఫీసు ఎదుట నిబంధనలకు విరుద్ధంగా ఆందోళనలు చేశారంటూ గుంటూరులోని అరండల్ పేట

2 లో

# గత పాలకుల పనులు చూసి నాకే మతిపోయింది: సీఎం చంద్రబాబు

స్పష్టం చేశారు. 'ప్రజా రాజధాని.. దేవతల రాజధాని.. అమరావతి' అని పేర్కొన్నారు.

**అమరావతి ఆగదు...** ఆనాడు బాబాయ్‌ని చంపి.. ఆ నేరం తనపై వేశారని సీఎం మండిపడ్డారు. అమరావతిపై జగన్ కక్షగట్టారని.. ఆనాడు ఆడబిడ్డలను వేధించారన్నారు. డ్రోన్లతో ఆడబిడ్డలను వీడియోలు తీశారని, లాఠీలతో కొట్టించారని గుర్తుచేశారు. అమరావతి విషయంలో న్యాయం, ధర్మం, చట్టం గెలిచిందన్నారు. ప్రాంతాలు, కులాలతో రాజకీయం చేస్తే గెలవలేమని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు జగన్ ఒక్కడే సైకో అనుకున్నామని.. వైసీపీ నేతలంతా సైకోలుగా మారారని వ్యాఖ్యానించారు. 'నీలాంటి వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి ఆగదు' అని స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే విధ్వంసం చేశారని... ప్రతిపక్షంలో ఉంటే బెదిరిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలనుకుంటే.. దాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# మేదినీపూర్, నందిగ్రామ్ బాటలోనే బెంగాల్ అంతా హల్దియా సభలో ప్రధాని మోదీ

రాష్ట్రంలోని యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని, బెంగాల్ వైభవాన్ని పునరుద్ధరించాలంటే ఈ కరుణ లేని ప్రభుత్వానికి వీడ్కోలు పలకడం అత్యంత ఆవశ్యకమని మోదీ పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు కేవలం అధికారం కోసం కాదని, బెంగాల్ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని ఆయన స్పష్టం చేశారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో 294 స్థానాలకు గాను ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. మే 4వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి.

# రాజకీయ నేతల ప్రవర్తన, పనితీరు యువతకు ఆదర్శంగా ఉండాలి: అయ్యన్నపాత్రుడు

ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి ఎందరో నవతరానికి, వారసత్వం లేని వారికి రాజకీయ అవకాశాలు కల్పించారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడు తొమ్మిదిసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ అమలులోకి వచ్చిన తరువాత చట్టసభల్లో 33 శాతం సీట్లు 40 ఏళ్ల లోపు వయస్సు ఉన్న వారికోసం రిజర్వ్ చేయాలని సూచించిన స్పీకర్.. అప్పుడే కొత్త నీరు వస్తుందని అభిప్రాయపడ్డారు. భిన్నంగా ఆలోచించకపోతే యువతను రాజకీయాలవైపు ఆకర్షించడం, వారికి అవకాశాలు కల్పించడం సాధ్యం కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

గోవా గవర్నర్‌తో స్పీకర్ భేటీ

గోవాలో జరుగుతున్న కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ వెస్ట్ జోన్ సదస్సుకు హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు... గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్ భవన్‌లో జరిగిన ఈ భేటీలో మాజీ సీఎం ఎన్టీఆర్ రాజకీయ జీవిత చరిత్ర ఆధారంగా రమేష్ కందుల రచించిన 'మేవరిక్ మెస్సయ్య' పుస్తకాన్ని గవర్నర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌కు స్పీకర్ అయ్యన్నపాత్రుడు బహూకరించారు.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్: ఈసీ

మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# వేటపాలెంలో పోషన్ పక్వాడ ప్రారంభం




**వేటపాలెం, ఏప్రిల్ 9 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న పోషన్ పక్వాడ 8వ ఎడిషన్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ టి. ప్రియాంక మాట్లాడుతూ, శిశువు జననం నుంచి తొలి ఆరు సంవత్సరాల లోపు మెదడు అభివృద్ధిని గరిష్ట స్థాయికి చేర్చడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఏప్రిల్ 9 నుంచి 23వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.పిల్లల మెదడు అభివృద్ధి, పోషకాహార మెరుగుదల, ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంపుదలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. పిల్లలు, కౌమార బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల్లో పోషకాహార లోప సమస్యలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పందిళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ ఆదిత్య మాట్లాడుతూ, శిశువుల మెదడు అభివృద్ధిలో తల్లితో పాటు తండ్రి పాత్ర కూడా కీలకమని, పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ దయామణి, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, మార్తమ్మ, ఐసిడిఎస్ పర్యవేక్షకులు పుష్పవల్లి, శివజ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు మరియు వారి భర్తలు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబుపై కేసు నమోదు

పోలీస్‌స్టేషన్‌లో మాజీ మంత్రిపై కేసు నమోదు అయ్యింది. అంబటితో పాటు మరికొందరు వైసీపీ నేతలపైనా పోలీసులు కేసు ఫైల్ చేశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలకు వ్యతిరేకంగా నిన్న(బుధవారం) వైసీపీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా గుంటూరు జిల్లాలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద అంబటి రాంబాబు, వైసీపీ నేతలు ఆందోళనకు దిగారు. శాంతియుతంగా నిరసనకు పోలీసులు అనుమతి ఇచ్చినప్పటికీ అందుకు విరుద్ధంగా వైసీపీ శ్రేణులు ప్రవర్తించారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుంటూ, అడ్డుకోబోయిన పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ అంబటి రాంబాబు, వైసీపీ నేతలు వీరంగం సృష్టించారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. నిబంధనలకు విరుద్ధంగా ఆందోళనలు చేసిన అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్, అంబటి మురళి సహా పలువురు నేతలపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

# మీడియాపై దాడులకు పాల్పడటం సరికాదు: వెంకయ్య నాయుడు

రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈరోజు(గురువారం) చిత్తూరులోని ఎస్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లే.. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. జన్మనిచ్చిన తల్లి ఊరు, దేశాన్ని ఎవరు మరువకూడదని చెప్పుకొచ్చారు. విద్యార్థులు యువత సోషల్ మీడియా ఊబిలో పడవద్దని సూచించారు. మనిషి జీవన ప్రమాణం మెరుగుపడాలంటే అందుకు అనుగుణంగా ఆహారపు అలవాట్లను మార్చుకోవడం మంచిదని అన్నారు. విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం చదువుతోపాటు ఆటలకు ఇవ్వాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరోగ్యం కోసం తీసుకువచ్చిన యోగా కార్యక్రమాన్ని ప్రపంచ దేశాలు స్వాగతించాయని.. అమలు చేయడానికి శ్రీకారం చుట్టాయని ప్రస్తావించారు. తాను రాజకీయ వారసత్వానికి వ్యతిరేకినని.. కానీ సేవా కార్యక్రమాలు కొనసాగించే కుటుంబాల వారసత్వాన్ని ప్రోత్సహిస్తానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు రెండు లక్షల రూపాయలు సోలార్ ఉచిత విద్యుత్ కలెక్షన్



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండలం విద్యుత్తు వినియోగదారులకు ఎస్సీ ఎస్టీ లకు 200 యూనిట్లు ఉచితం విద్యుత్తు 19 5 లోపు యూనిట్లు వినియోగించుకునే వారికి ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు పైగా విద్యుత్తు వినియోగించుకున్న వారికి బిల్లు పూర్తిగా చెల్లించాలని క్రోసూరు మండలం ఎస్సీ ఎస్టీ చెందినవారు డాబా ఉండి వారికి రెండు లక్షల రూపాయలు సోలార్ ఉచితంగా గవర్నమెంట్ కలెక్షన్ ఇవ్వబడునని క్రోసూరు మండలం విద్యుత్ వినియోగదారులు మీ గ్రామాల్లో గాని మీరు ఉండే ప్రాంతాల్లో గాని కరెంటు పోల్స్ వాలిపోయిన విరిగిపోయిన కరెంటు తీగలు కిందకు వాలిన లో వోల్టేజ్ ఉన్న విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని క్రోసూరు మండలం విద్యుత్ శాఖ అధికారి బసవరాజు గారు తెలిపారు

# వృద్ధులకు వైద్య సేవలు అందిస్తాం

## –డిప్యూటీ డిఎంహెచ్ఓ భీమా నాయక్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:–**కల్వకుర్తి వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైద్య పరీక్ష నిర్వహిస్తున్న వైద్యులు.కల్వకుర్తి:వృద్ధులకు ఎల్లవేళలా వైద్య సేవలు అందిస్తామని డిప్యూటీ డీఎంహెచ్ ఓ భీమా నాయక్ అన్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో గురువారం జి జి హెచ్, రఘుపతి పేట పి.హెచ్.సి సబ్ సెంటర్ వైద్యులు , సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు రక్త పరీక్షలు, బిపి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భీమా నాయక్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో వృద్ధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏప్పుడు ఏ అవసరం ఉన్న సేవలందించేందుకు వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రఘుపతిపేట పిహెచ్ సి డాక్టర్ అత్త ఉల్లా ఖాన్, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ వర్షిత్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రమోద్, బి ఎస్ కే ప్యాలెట్ సేవా కేంద్రం నర్సింగ్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఫిజియోథెరపిస్ట్ లలిత, వృద్ధాశ్రమ కోఆర్డినేటర్ పద్మ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, వృద్ధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక పంపిణీపై బాపట్ల మైనింగ్ శాఖకు సీఎం చంద్రబాబు హెచ్చరిక




**బాపట్ల జిల్లా, ఏప్రిల్ 9 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా మైనింగ్ శాఖ పనితీరుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసహనం వ్యక్తం చేశారు. వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లి గ్రామంలో నిర్వహించిన "మీ భూమి –– మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా అధికారుల పనితీరును సమీక్షిస్తూ మైనింగ్ శాఖపై తీవ్రంగా స్పందించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నప్పటికీ, జిల్లాలో సరైన పంపిణీ జరగడం లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తుంటే, మీరు దాన్ని సమర్థవంతంగా పంపిణీ చేయకుండా ఎందుకు చెడ్డపేరు తెచ్చుకుంటున్నారు? జిల్లాలో ఇసుకాసురులు ఉన్నారా?" అంటూ మైనింగ్ శాఖ అధికారిని ప్రశ్నించారు.వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని వదులుకుని ప్రజల ప్రయోజనాల కోసం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టామని, అయితే అధికారులు దాన్ని సక్రమంగా అమలు చేయడంలో విఫలమవుతున్నారని పేర్కొన్నారు. పనితీరు మెరుగుపర్చాలని సూచిస్తూ, "మంచిగా పని చేస్తే మీతో సరదాగా ఉంటా... పనిచేయకపోతే మీకు దండం పెడతా" అని హెచ్చరించారు.ప్రజల సంక్షేమమే తన కమిట్‌మెంట్ అని స్పష్టం చేసిన సీఎం, అధికారులంతా బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ విధానాలను ప్రజలకు సకాలంలో అందించాలని ఆదేశించారు.

# గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమాలు





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** బాలికలకు హెచ్ పి వి టీకా వేయించండి ::: వైద్యాధికారులు రవికుమార్, అనిల్ కుమార్, మేరీ శ్రీ కళ,ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ 14 సంవత్సరములు నిండిన బాలికల అందరికీ హ్యూమన్ పాపిలోమా వైరస్ ( హెచ్ పి వి ) టీకా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వేయించాలని వైద్యాధికారులు రవికుమార్ అనిల్ కుమార్, మేరీ శ్రీకళ, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు అన్నారు. గురువారం గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమాలు సందర్భంగా వారు మండలంలోని అన్ని పంచాయతీలను సందర్శించి ప్రజలకు హెచ్ పి వి వ్యాక్సిన్ గూర్చి మరియు వడదెబ్బ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి ప్రజలకు వివరించారు. క్రోసూరు మండలం లోని అన్ని పంచాయతీలలో గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం లో పాల్గొన్న ప్రజలకు ఆయా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఆరోగ్య కార్యకర్తలు పౌష్టికాహారం ప్రాముఖ్యత, గర్భిణీ స్త్రీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. కార్యక్రమంలో అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

క్రైం కౌంటర్ గుంటూరు

# బాపట్ల పోలీస్ శాఖ స్టాల్‌ను సందర్శించిన సీఎం చంద్రబాబు





**బాపట్ల, ఏప్రిల్ 9 (క్రైమ్ కౌంటర్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. భట్టిప్రోలు మండలం సూరేపల్లె గ్రామంలో నిర్వహించిన "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి, ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ స్టాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ రోడ్డు భద్రత కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. "శిరోరక్ష -- ప్రాణరక్ష" కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని, ఏప్రిల్ 15 నుండి హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేస్తామని తెలిపారు. అలాగే "నో హెల్మెట్ -- నో ఫ్యూయల్" విధానాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఆరు ప్రత్యేక భద్రతా బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు కొనసాగిస్తున్నామని, గత ఆరు నెలల్లో 20 బ్లాక్‌స్పాట్‌లు, 78 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. డ్రైవర్ల నిద్రమత్తు నివారణకు "ఫేస్ వాష్ అండ్ గో", డ్రోన్ సర్వైలెన్స్ వంటి పద్ధతులను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

ఈ చర్యల ఫలితంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు 9.47 శాతం, మరణాలు 11.63 శాతం తగ్గినట్లు ఎస్పీ తెలిపారు. ఈ గణాంకాలను పరిశీలించిన ముఖ్యమంత్రి, జిల్లా పోలీస్ శాఖ పనితీరును ప్రశంసించారు.

# సూరేపల్లిలో 'మీ భూమి -మీ హక్కు' సభలో పాల్గొన్న సీఎం చంద్రబాబు





**బాపట్ల జిల్లా, ఏప్రిల్ 9 (క్రైమ్ కౌంటర్):** వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నాడు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి, భూ రికార్డులను తనిఖీ చేసి రైతు నాంచారయ్యకు పట్టాదారు పాస్ పుస్తకాన్ని అందజేశాడు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాకుండా జీవనాధారం, భద్రత, గౌరవమని పేర్కొన్నారు. గత పాలనలో భూములపై కబ్జాలు, రికార్డుల తారుమార్లు జరిగాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే 21.23 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు, జూలై నాటికి మరో 9 లక్షలు, 2027 మార్చి నాటికి 80 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కరెన్సీ తరహా సెక్యూరిటీ టెక్నాలజీతో ఈ పాస్ పుస్తకాలను తయారు చేస్తున్నామని చెప్పారు. భూ రికార్డుల శుద్ధి ద్వారా ప్రజల ఆస్తులపై భరోసా కల్పించేందుకు "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, రీసర్వే 2.0 ప్రక్రియను 2027 మార్చి నాటికి పూర్తి చేసి రాష్ట్రవ్యాప్తంగా 1.12 కోట్ల పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాల కింద భట్టిప్రోలు--పెసర్లంక రోడ్డుకు రూ.2 కోట్లు, జవ్వలపాలెం, తిమ్మలకట్ట ప్రాంతాల్లో భూమి రక్షణకు రూ.2.54 లక్షలు, వేమూరులో ఫైర్ స్టేషన్, జంపనిలో ఎం ఎస్ యం ఈ పార్క్ ఏర్పాటుకు 77 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు. ఇక పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రానికి అంకితం చేస్తామని, కృష్ణా డెల్టాకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు భూ వివాదాలు నివారించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు,ఎంపీ కృష్ణ ప్రసాద్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందిగాం ఆశీర్వాదం బర్త్ డే వేడుకలు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** అచ్చంపేట మండల కేంద్రంలో అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం జన్మదిన వేడుకలు ఘనంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు నందిగాం అభిమానులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల బాపిరాజు, వెనిగండ్ల కోటయ్య , రాయుడు, ఎడ్లవల్లి బుచ్చిబాబు, శాలువాతో సత్కరించి పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో కోయ శ్రీనివాసరావు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాబోయే వధూవరులకు అర్తిమల్ల ఆశీర్వాదం :



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పరస గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి కృష్ణారావు కుమార్తె ఎంగేజ్మెంట్ ( పసుపు కుంకుమ) కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. సందర్భంగా నూతన జంటను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, తెలుగు యువత నాయకులు దాసరి రాంబాబు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి, పరస గ్రామ నాయకులు తదితరులు.

# ఆంధ్రజ్యోతి రాధాకృష్ణను తక్షణమే అరెస్టు చేయాలి సుధీర్ భార్గవరెడ్డి

## - సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి
## - వైసిపి మహిళా నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గజ్జల.






**: క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తనపల్లి నియోజకవర్గం :** వైసీపీ నాయకుల భార్యలను అవమానిస్తూ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం వైసిపి మహిళా నాయకులతో కలిసి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం డాక్టర్ సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర జ్యోతి రాధాకృష్ణ తన ఏబీఎన్ ఛానల్ లో కొత్త పలుకులు అనే పేరుతో వైసీపీ నాయకుల భార్యల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూన్నానని తెలిపారు. వైసీపీ పార్టీ నాయకుల భార్యలను నీచ, నికృష్టమైన భాషతో దూషించిన వైనంపై పార్టీలకు అతీతంగా మహిళాలోకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ మహిళలకు క్షమాపణ చెప్పకపోగ, మరింత దిగజారి ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా రాధాకృష్ణ పైన, ప్రచారం చేసిన వారందరిపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసనలను మరింత వేగవంతం చేస్తామన్నారు. ముందుగా గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసి వైసిపి నియోజకవర్గ కార్యాలయం నుంచి స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో ఎంఈఓ తాడిశెట్టి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం కాశిపాడు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో స్పెషల్ అధికారిగా పాల్గొన్నారు పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి తాడిచెట్టు సత్యనారాయణ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని తెలియజేశారు. ఆరోగ్యం ఉంటేనే మనం ఏదైనా సాధించగలమని, ఏ పని నైనా సమర్థవంతంగా నిర్వహించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వ్యాపార కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెనాలి





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఫిరంగిపురం గ్రామంలో హౌస్ గణేష్ పాడు గ్రామానికి చెందిన కంచర్ల ఉమా శంకర్ బాబు నూతన వ్యాపార కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భాను ప్రకాష్ సహకారంతో ఉచిత ఆహారం అందజేత





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి పెదకూరపాడు :** ఎన్నారై మాగులూరి ఫౌండేషన్ అధినేత భాను ప్రకాష్ సహకారంతో గురువారం సత్తనపల్లి మండలంలోని ఫణిదం, పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు పెదకూరపాడు గ్రామాల్లోని ప్రభుత్వ వైద్యశాలలో వివిధ పరీక్షల నిమిత్తం హాజరయ్యే గర్భిణీ స్త్రీలకు ఉచిత పోషక ఆహారం అందించారు ఈ కార్యక్రమంలో నిర్వాహంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# పిడుగుపాటుతో గేదె మృతి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలో భారీ వర్షం గురువారం భారీ ఉరుములు మెరుపులతో పిడుగులతో కురిసింది. మండలంలోని లగడపాడు గ్రామానికి చెందిన పల్లం ఏసు పదం అనే వ్యక్తికి చెందిన సుమారు లక్ష రూపాయలు విలువ చేసే గేదె మరణించింది బాధితుడు ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


# నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్ బాదావత్ సంతోష్ కఠిన ఆదేశాలు....





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్కర్నూల్ జిల్లా:-**అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు శాఖల మధ్య సమన్వయ చర్యలుఅన్ని ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిజిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో నిర్వహణసమావేశానికి జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ సహా అధికారులు హాజరుఇసుక తవ్వకాలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే జరగాలని ఆదేశంఅక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక ఇసుక బుకింగ్ పూర్తిగా "మన ఇసుక వాహనం" యాప్ ద్వారా మాత్రమే ఆఫ్‌లైన్ బుకింగ్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు పర్యావరణ అనుమతులతోనే ఇసుక తవ్వకాలకు అనుమతులు తెలంగాణ మినరల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారానే రవాణా అనుమతి పొందిన వాహనాల ద్వారానే ఇసుక తరలింపు వాహన వివరాలు, డ్రైవర్ లైసెన్స్ క్షుణ్ణంగా పరిశీలనగ్రామాల్లో సమస్యలు తలెత్తితే పోలీసుల సహాయం తీసుకోవాలని సూచన ఇటీవల రీచ్‌ల పరిశీలనలో గుర్తించిన లోపాలను వెంటనే పరిష్కరించాల ఇసుక సజావుగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల సమన్వయం ఆఫ్‌లైన్ తరలింపులు కొనసాగితే కఠిన చర్యలు ఎస్పీ హెచ్చరికసమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# చిన్నారులకు ఆశీర్వాదాలు అందజేసిన ఎమ్మెల్యే తెనాలి





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామంలో లాం జ్యోతి రాజ్ కుమారుడు కుమార్తెల ఓణీల మరియు పంచెల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని రైతులతో సమావేశమైన మంత్రి ఎమ్మెల్యే





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** రాజధాని గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ పై రైతులతో సమావేశమైన మంత్రి నారాయణ, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కర్లపూడి,ఎండ్రాయి గ్రామాల్లో రైతులతో సమావేశమై పలు అంశాల పై చర్చించిన మంత్రి,ఎమ్మెల్యే.రెండవ విడత ల్యాండ్ పూలింగ్ పై రైతుల అనుమానాలు నివృత్తం చేసేందుకు గ్రామ సభల ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే,పాల్గొన్న మంత్రిరెండు గ్రామాల్లో మొత్తం 85 ఎకరాల భూమిని మంత్రి నారాయణ ,ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన రైతులు. త్వరిగతిన ల్యాండ్ర పూలింగ్ ప్రక్రియ పూర్తి అయితే రాజధాని అభివృద్ధి వేగంగా జరిగి రైతులకు మేలు జరుగుతుందన్న ఎమ్మెల్యే.కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ పట్టణ నూతన సిఐగా ఆర్.శంకర్.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా:-**కొల్లాపూర్ పట్టణ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన శంకర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు.గత రెండు సంవత్సరాలుగా అమ్రాబాద్ సిఐ గా పని చేసిన శంకర్ బదిలీపై కొల్లాపూర్ నూతన సిఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించి మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కొల్లాపూర్ సిఐ శంకర్ కి అభినందనలు తెలిపారు. సిఐ శంకర్ మాట్లాడుతూ కొల్లాపూర్ పట్టణంలో నేర నివారణకు కృషి చేస్తానని, నేరస్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటానని శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని తెలిపారు.

# పోగొట్టుకున్న మొబైల్ అందించిన సిఐ అచ్చయ్య



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పోగొట్టుకున్న మొబైల్ ఫోను అమరావతి సిఐ వై. అచ్చయ్య సహకారంతో అమరావతి గ్రామానికి చెందిన గుడిసె సతీష్ కుమార్ అనే వ్యక్తికి సీఐ గురువారం అందించారు . అమరావతి పోలీస్ శాఖ చక్కంగా వ్యవహరించి పోగొట్టుకున్న ఫోన్ అందించినందుకు బాధితుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్‌యూ రిజిస్ట్రార్‌కు ఏపీ హైకోర్టు షాక్.. బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ..

**కర్నూలు: ఏప్రిల్ 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాయలసీమ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాకిచ్చింది. వాయిదాలకు గైర్హాజరు కావడంపై ధర్మాసనం ఆగ్రహించింది. ఈ మేరకు బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. గతంలో యూనివర్శిటీ విధుల నుంచి తమను తొలగించడంపై ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.అయితే కోర్టు ఆదేశాల అమలులో యూనివర్శిటీ రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడు నిర్లక్ష్యం వహించారు. 52 రోజులపాటు వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీనిపై మరోసారి కోర్టును ఆశ్రయించారు సదరు కాంట్రాక్టు ఉద్యోగులు. తమకు 52 రోజుల జీతం కూడా ఇప్పించాలని విన్నవించారు. వాయిదాలకు రాకపోవడం, కోర్టు ఉత్తర్వులు అమలు చేయడంలో జాప్యం చేసినందున రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడుపై బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది ధర్మాసనం. ఇప్పటికే యూనివర్శిటీలో పలు అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వులు సంచలనంగా మారాయి.

క్రైమ్ కౌంటర్ ప్రకాశం

శుక్రవారం 10 ఏప్రిల్ 2026

# మార్కాపురంనియోజకవర్గంలోని వివిధ కార్యక్రమా ల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.... మార్కాపురం ( ఏప్రిల్ 9) ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు మార్కాపురం నూతన జిల్లాలోని మార్కాపూర్ పట్నం అలాగే దర్శి నియోజకవర్గంలోని దొనకొండ మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటిగా ఇటీవల మృతి చెందిన ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు మీర్జా ఉస్మాన్ అలీ కుటుంబ సభ్యులైన మాజీ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ వైసిపి రాష్ట్ర కార్యదర్శి మీర్జాషంషీర్ అలీ, బీఈడీ కళాశాల కరస్పాండెంట్ జాఫర్ కుటుంబ సభ్యులకు సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు, అనంతరం మార్కాపూర్ పట్టణంలోని పూల సుబ్బయ్య భవన్ లో జరిగిన కమ్యూనిస్టు యోధుడు చంద్ర రాజేశ్వరరావు 39వ వర్ధంతి సభలో పాల్గొని నివాళులర్పించారు, అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు నూకాని వెంకటరమణ తల్లి , సంస్మరణ సభలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్



వలి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు వి, గోపాల్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, షేక్ ఖాసిం, కేకేసి నాయకులు షేక్ ఇమ్రాన్, షేక్ నాగూర్ భాష, షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు....

## మార్కాపురం లో వైభవంగా బ్రహ్మోత్సవాలు.. చెన్న కేశవుడు హనుమంత వాహన సేవ..



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా...శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హనుమంత వాహనం పై శ్రీరామ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పట్టణంలో నాలుగు మాడవీధులలో స్వామి హనుమంత వాహనంపై ఊరేగింపు.



క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా....ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు , పర్యవేక్షణలో గంజాయి, డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా వారిలో చైతన్యం కలిగించే ఉద్దేశ్యంతో ఈరోజు ఒంగోలు 2 టౌన్ పోలీస్ స్టేషన్ జ× శ్రీనివాసరావు . మరియు సిబ్బంది కలిసి అవగాహన కల్పిస్తున్నారు. ప్రకాశం జిల్లా ణ్ఖీ× ఆద్వర్యంలో "జన చైతన్య జీపు యాత్ర" పేరుతో కొత్తపట్నం బస్ స్టాండ్ సెంటర్ లో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.....

## సంబరాల పేరుతో మభ్యపెట్టడం మాని,,రాజధాని కట్టి చూపండి

### కూటమి సర్కార్ పై జంకె వెంకటరెడ్డి విమర్శ



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా... రాజధాని కట్టేస్తున్న ప్రపంచం అదిరేలా చేసేస్తున్నామని గత 2014 నుంచి గొప్పలు చెప్పుకొంటూ వస్తున్న చంద్రబాబు సర్కార్ ఇప్పటికీ ఏపీ క్యాపిటల్ అమరాతి పేరుతో సంబరాలు చేసుకొంటూ ప్రజలను ప్రతి రోజూ మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వైసపీ మార్కాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి విమర్శించారు. ఏపీ రాజధానిగా అమరావతి ప్రకటించేలా కేంద్రం నుంచి నాడే ఎందుకు అనుమతి తీసుకురాలేదని ప్రశ్నించారు. నాడు కూడా మీరు మద్దతు ఇచ్చిన బీజేపీ సర్కారే కేంద్రంలో ఉంది కదా అని ఆయన ప్రశ్నించారు. ఇన్నాళ్లకు కేంద్రం రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ బిల్లు ఆమోదిస్తే ఇన్నాళ్లుగా కేంద్రంలోని బీజేపీ సర్కార్ చేసిన అన్యాయాన్ని విస్మరించి మోడీ సర్కార్ కు జై కొడుతూ తామేందో సాధించినట్లు చంద్రబాబు ప్రభుత్వం జబ్బులు చార్చుకొంటోందని ఆయన విమర్శలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో తమ తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు తమ అధినేత వైయస్ జగన్ ఏపీ రాజధానికి వ్యతిరేకం అన్నట్లుగా విష ప్రచారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఏపీ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆలోచన గల వారని, త్వరలోనే అమరావతి విషయంలో ఇన్నాళ్లపాటు చంద్రబాబు సర్కార్ చేసిన మోసాన్ని పసిగడతారని ఆయన స్పష్టంచేశారు. అప్పుడు చంద్రబాబు సర్కార్ కు నూకలు చెల్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు....

## జిల్లా కలెక్టరనుమర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.... మార్కాపురం జిల్లా ఏర్పాటుకు జరిగిన ఉద్యమాన్ని కలెక్టర్ ,కి తెలిపిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురం నూతన జిల్లాలో నెలకొని ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన షేక్ సైదా మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన విజయ సునీత ,ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు మార్కాపూర్ లోని కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మెమొంటోని అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో , షేక్ సైదా ఇతర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మార్కాపూర్ నూతన జిల్లా ఏర్పాటు కోసం 65 రోజులపాటు జరిగిన ఉద్యమ ప్రశ్నిస్తే అన్ని వివరించడం జరిగింది.

అలాగే గతంలో ఈ ప్రాంతంలో పేదల భూముల్ని పెద్దలకు ఆన్లైన్ చేసిన ఇద్దరు ఎమ్మార్వోలు దాదాపు 12 మంది వీఆర్వోలు సస్పెండ్ అయిన విషయాన్ని కలెక్టర్ ,కి వివరించడం జరిగింది భూ కబ్జాలు జరగకుండా రెవిన్యూ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని, అసంపూర్తిగా ఉన్న షాది ఖాన్ నిర్మాణాన్ని కృషి చేయాలని, వేసవి అయినందున త్రాగునీటి వద్దకు తీవ్రంగా ఉందని, ఈ ప్రాంత సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి త్వరితిగతంగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ,ని
షేక్ సైదా . కోరారు.

అలాగే ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ ను పట్టానికి నడిబొడ్డునున్న ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించాలని ఇప్పుడున్న కలెక్టరేట్ ప్రాంతం పట్నానికి దూరంగా ఉందని అనేకమంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు అక్కడి నుంచి ఆటోలో రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి మంచినీళ్లు కూడా దొరికినప్పుడు పరిస్థితులు ఉన్నందువల్ల అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.

అన్ని సమస్యలను సావధానంగా విన్న జిల్లా కలెక్టర్ అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు షేక్ మహబూబ్వాలి, మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సయ్యద్ ఇమ్రాన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు, వీరేపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవయ్య, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ కన్వీనర్ షేక్ ఖాసిం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు షేక్ అల్తాఫ్, కేకేసి నాయకులు షేక్ ఇమ్రాన్, షేక్ నాగురు భాష తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి!ఎమ్మెల్యే

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా, కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన టిడిపినాయకుడు, నియోజకవర్గ ఎస్ సి సెల్ మాజీ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు సతీమణి సుభాషిణిని ప్రభుత్వం నియమించింది. వైస్ చైర్మన్ గా గుడ్లూరు మండలం చేవూరు గ్రామానికి చెందిన బిసిసెల్ నాయకుడు, మాజీ ఎంపీ పిపొట్టేళ్ల మురళి నియమితులయ్యారు.

ఈ నేపథ్యంలో వారిద్దరూ. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, కమిటీలో తమకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సుభాషిణి, మురళి లను సత్కరించి, స్వయంగా స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. కందుకూరు చరిత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని తొలిసారిగా ఎస్సీలకు కేటాయించామని చెబుతూపార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందనేదానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీ ఎంపికలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించామని ఆయన అన్నారు. వ్యవసాయానికి సంబంధించి ముఖ్యంగా రైతు ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసి ఇటు పార్టీకి, అటు ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వారికి సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ఎస్సీ నాయకులు, కార్యకర్తలు కూడా తరలివచ్చి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళు ్లగా పార్టీకి సేవలందిస్తున్న తమకు. ఎమ్మెల్యే పెద్ద మనసుతో ఉన్నతమైన పదవి ఇచ్చి గౌరవించారని అన్నారు. తాము ఎప్పటికీ తెలుగుదేశం పార్టీకి, ఆయనకు విధేయులుగా ఉంటామని కృతజ్ఞతా భావంతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, రూరల్ మండల అధ్యక్షులు




బుస్సారెడ్డి కృష్ణారెడ్డి మాజీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఓగూరు గ్రామ టిడిపి నేతలు అల్లం రాధయ్య, పచ్చవ తిరుపతి స్వామి, తానికొండ ప్రతాప్, చల్లా అంజయ్య, అల్లం రమేష్, బుర్రా సింగయ్య, దివి శ్రీకాంత్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి, ఎస్సీ నాయకులు మట్టిగుంట శ్రీను, మెండా లెనిన్, బద్దిపూడి శిఖామణి, శ్యామ్, జడ రవీంద్ర, దువ్వూరి రమేష్, రఘు, మనోహర్, బీసీ నాయకులు పోలుగంగు కృష్ణ, గద్దగుంట శ్రీనివాసులు, చుండూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 27వ వేలం కేంద్రంలో పొగాకు అమ్మకాలు ఎమ్మెల్యే



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,రైతులపట్ల సానుకూలంగా వ్యవహరించి, గిట్టుబాటు ధర ఇవ్వాలని వ్యాపారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సూచించారు. పట్టణంలోని పామూరు రోడ్డులో గల 27వ నెంబర్ పొగాకు వేలంకేంద్రంలోపొగాకు అమ్మకాలను ఆయనతో పాటు, బోర్డు రీజినల్ మేనేజర్ దివి వేణుగోపాల్, ఇతర అధికారులతో కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. తొలిరోజు వలేటివారిపాలెం మండలం అమ్మపాలెం గ్రామం నుంచి 18 బేళ్ళు వేలానికి రాగా, ప్రారంభ ధర కిలో 250 రూపాయలు పలికింది. కందుకూరు ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు పొగాకు పంటపై ఆధారపడి ఉన్నారని, ఏడాదికేడాది ఖర్చులు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. పొగాకు వ్యాపారులు రైతుల బాధలను గమనించి, వారిపట్ల సానుకూల ధోరణితో వ్యవహరిస్తూ కొనుగోళు జరపాలని సూచించారు. గత ఏడాది గిట్టుబాటు ధరలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, ఈ ఏడాది మార్కెట్ పై రైతులు ఆందోళనగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ సంవత్సరం పంట నాణ్యత బాగుందని, గడిచిన ఏడాదికంటే రేట్లు పెంచాలన్నారు. రైతులు, మార్కెట్ ను అంచనా వేస్తూబోర్డు అధికారులు సూచించిన రకం బేళ్ళను వేలానికి తీసుకురావాలని సూచించారు. నాట్లు నుంచి క్యూరింగ్, గ్రేడింగ్ వరకు అధికారుల సూచనలు తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేలంకేంద్రం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రైతు నాయకులు తానికొండ రమణయ్య, వడ్లమూడి రామకృష్ణ, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, పార్టీ నాయకులు చుండూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేసు నమోదు చేయాలి వైసిపి ఇన్చార్జి బుర్రా



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,మహిళ లోకాన్ని కించపరిచే విధంగా తన పత్రికలో నీచమైన రాతలకు తెగబడిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి బాధ్యులు రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని కందుకూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గుడిఎస్పి బాలసుబ్రహ్మణ్యం కు లిఖితపూర్వకంగా విన్నవించారు .ఈకార్యక్రమంలో పలువురు వైకాపా నేత లు పాల్గొన్నారు.

## మీకు అధికారం కావాల్సింది.. అందుకేనా?: జగన్‌కు దేవినేని ఉమా సూటి ప్రశ్న



**విజయవాడ, ఏప్రిల్ 09:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు మరోసారి నిప్పులు చెరిగారు. గురువారం విజయవాడలో దేవినేని ఉమామహేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి పరదాలు కట్టుకుని తిరిగారని.. తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాలేదంటూ జగన్ ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఐదేళ్లు పరిపాలన చేసి రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించరంటూ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. మళ్లీ అధికారం కోసం అర్రులు చాస్తున్నారని మండిపడ్డారు.ప్రజా వేదిక విధ్వంసంతో మొదలైన అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌కు మంచి నీరు ఇవ్వడానికి కూడా చేతులు రాలేదంటూ జగన్ తీరును ఎండగట్టారు. ఐదేళ్ల విధ్వంస పాలనలో అడ్డగోలుగా చేసిన అవినీతి బయటకు తీయటానికే సగం మంది అధికారులకు సరిపోతుందని వ్యంగ్యంగా అన్నారు. లిక్కర్ దోపిడీలో రూ. వేల కోట్ల దోపిడి కారణంగా మీతో కలిసి పని చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు జైళ్లలో మగ్గుతున్నారని చెప్పారు.

పేదవాడికి పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లు సైతం ఆపేశారని గుర్తు చేశారు. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గెజిట్ నోట్ విడుదలైతే తట్టుకోలేక రాజధానిపై విషం చిమ్ముతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో వైసీపీ తప్ప అన్ని పార్టీలు అమరావతికి మద్దతు తెలిపాయని ఈ సందర్భంగా దేవినేని ఉమా గుర్తు చేశారు. హంద్రీనీవా, గాలేరు-నగరి, గండికోట ద్వారా రాయలసీమ చివరి ప్రాంతంలోని భూములకు సైతం నీళ్లు వెళుతుంటే ఒక్క మంచి మాట కూడా మాట్లాడలేక పోతున్నారంటూ వైసీపీ నేతల వైఖరిపై నిప్పులు చెరిగారు. హైదరాబాదులో హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్లు నిర్మిస్తుంటే విషం చిమ్మిన వారే.. వైసీపీగా రూపాంతరం చెంది నేడు అమరావతిపై అక్కసు వెళ్ళగక్కుతున్నారని వివరించారు. ఈటీవీ, టీవీ 5, ఏబీఎన్‌లపై ఐదేళ్లు వేధింపులకు పాల్పడి.. అధికారం కోల్పోయినా విషం చిమ్మడం మాత్రం మానలేదంటూ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతల తీరును విమర్శించారు. మీకు అధికారం కావాల్సింది.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పడానికేనా? అంటూ వైఎస్ జగన్‌కు దేవినేని ఉమా చురకలంటించారు.

మళ్లీ అధికారంలోకి రావడం అనేది కల్లా.. ఇకనైనా ఉత్తర కుమార ప్రగల్బాలు మానండంటూ వైసీపీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నిర్మించిన భవనాల్లోనే ఐదేళ్లు పరిపాలన చేశారని వైసీపీ నేతలకు గుర్తు చేశారు. మావిగన్ పేరుతో రెచ్చగొట్టాలనుకున్న వైసీపీ వాళ్లకు సీఆర్డీఏ పరిధి తెలుసా? అంటూ దేవినేని ఉమా సూటిగా ప్రశ్నించారు.

## నేతల చిత్రపటాలకు ముస్లిం నేతల పాలాభిషేకం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,అమరావతిని శాశ్వత రాజధానిగా ఆమోదించిన సందర్భంలోఅసెంబ్లీలో బిల్లు ఆమోదించేటప్పుడు శాసనమండలి చైర్మన్ స్థానంలో మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ చాకచక్యంగా వ్యవహరించిన తీరును గుర్తు చేసుకుంటూముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , శాసనమండలి చైర్మన్ షరీఫ్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిత్రపటాలకుపట్టణంలోని విక్కిరాలపేట రోడ్డులో ముస్లిం మైనారిటీ నేతలు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. అమరావతి రైతుల త్యాగాలను, రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ముస్లిం నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు. జై అమరావతి, జై చంద్రబాబు, జై తెలుగుదేశం, జై ఇంటూరీ అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షులు అహ్మద్ భాషా, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కమిటీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, పార్టీ నాయకులు షేక్ ఫిరోజ్, సయ్యద్ జియావుద్దీన్, అసిఫ్ ఉద్దీన్, ఆరిఫ్, నసీర్, రసూల్ బాషా, నజీర్, గౌస్ బాషా దావూద్ బాషా, కాలేషా, ఖలీల్, గౌస్, రహమతుల్లా, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరి బడిని కాపాడుకుందాం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,మన ఊరి బడిని కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో మోడల్ ప్రైమరీ స్కూల్ పలుకూరులో ఎన్రోల్మెంట్ డ్రైవ్ గురువారం జరిగింది. మండల శాఖ అధ్యక్షుడు దామా కొండప నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నాగ కుమార శర్మ ,సుబ్బారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రావు ఉపాధ్యాయులు, మండల జిల్లా బాధ్యులు పొన్నగంటి వెంకటేశ్వర్లు , చిత్తారు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు సిరాజ్ బ్రహ్మయ్య ఏసుదాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మన ఊరి బడిని కాపాడుకుందాం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యత వహించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కో చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులందరూ చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇళ్లకు వెళ్లి ఒకటో తరగతిలో విద్యార్థులను చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వేముల నరేష్ పాల్గొన్నారు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా....**మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం గ్రామ సచివాలయాన్ని మార్కాపురం తాసిల్దార్ చిరంజీవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం నిర్వహించిన ఈ తనిఖీలో సచివాలయ హాజరు పట్టికలు మరియు ఇతర రికార్డులను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్ ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీనిపై ఆయన జిల్లా కలెక్టర్ విజయ సునీతకు నివేదిక సమర్పించారు.....

## ఏఎంసీ పాలకమండలి నియామకం



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** మార్కెట్ యార్డు పాలక మండలిని నియమిస్తూ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ బుధ వారం ఉత్తర్వులు జారీ చేసింది. గౌరవ ఛైర్మన్ గా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చైర్ పర్సన్ గా కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన రాయపాటి సుభాషిణి, వైస్ చైర్మన్ గా పొట్టేళ్ల మురళి నియమితులయ్యారు. సభ్యులుగా చిరితోటి బాలకోటయ్య, కడియాల సుబ్బారావు, కత్తి వెంకటేశ్వర్లు, షేక్ సుల్తానాబాషా, అమ్మనబ్రోలు మాధవ, కూచిపూడి కరుణయ్య, మేకల విజయ్, పోలుబోయిన రత్నకుమారి, దివి వెంకటశేషమ్మ, మాధవరపు రాధమ్మ, వక్కలగడ్డ మణికంఠ పవన్ కుమార్, కొత్తూరి సుధాకర్, మాదాల వెంకటేశ్వర్లు తదిత రులు నియమితులయ్యారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన వైసీపీ ఇన్చార్జి బుర్రా



**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,**మండలం లోని రామకృష్టాపురం గ్రామంలో హైస్కూల్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పాదచారులకు , వాహనదారులకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలియజేసారు.ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి!ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,స్థానిక డాక్టర్ ఈవై కోటారెడ్డి ఆసుపత్రిలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ సదుపాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లాంచనంగా గురువారంప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత వైద్యశాల బాధ్యులు డాక్టర్ శివకుమార్ రెడ్డిడాక్టర్ సాకేత్ ఎమ్మెల్యే ఇంటూరికు పూలమాలలనువేసి ఆసుపత్రిలోనికి స్వాగతించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించిఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కోటారెడ్డి ఆసుపత్రి ప్రజల అశేష మన్ననలు పొందిందన్నారు. వైద్యులు వైద్యం మానవీయ విలువలు మేళవించి చేయాలని ,పేదల బాగోగులు దృష్టిలో పెట్టుకొని వారికి సాంత్వన చేకూర్చేల వైద్య సదుపాయాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. డాక్టర్ సాకేత్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నాయని, కొద్ది నిమిషాల వ్యవధిలోనే వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఎన్టీఆర్ వైద్య సేవ కార్డులు లేని వారు తెల్లరేషన్ కార్డుని ఉపయోగించుకొని వైద్య సేవలు పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రైం కౌంటర్
విజయవాడ

## ముదినేపల్లి మండల బి.జే.పీ.పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ గా బి.బి.వి.నరసింహారావు



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** ముదినేపల్లి మండల బి.జే.పీ.పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ గా బి.బి.వి.నరసింహారావు బి.జే.పి.పార్టీ ఆదేశానుసారం ఏలూరు జిల్లా పార్టీ ద్వారా కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ ఆదేశాలతో బి.జే.పి.పార్టీ సీనియర్ నాయకులు,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో బిజే.పీ.పార్టీ ముదినేపల్లి మండల బూత్ లెవెల్ ఏజెంట్ (బి.ఎల్.ఏ.)గా,ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావుని నియమించారని,ముదినేపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో బూత్ లెవెల్ గ్రామ బి.ఎల్.ఏ.లను నియమిస్తారని,గ్రామ బి.ఎల్.ఏ.లు గా నియమంచబడిన వారు చెయ్యవలసిన కార్యక్రమాన్ని తెలియచేస్తూ, గ్రామ బి.ఎల్.ఏ. ఓటరు జాబితా పరిరక్షకుడని, ?భారత ఎన్నికల సంఘం (ఈ.సీ.ఐ.) నిబంధనల ప్రకారం, ఓటరు జాబితాలో పారదర్శకతను పెంచేందుకు,రాజకీయ పార్టీల భాగస్వామ్యాన్ని నిర్ధారించే కీలక వ్యక్తి బూత్ లెవల్ ఏజెంట్ (బి.ఎల్.ఏ.).నిర్వహించాలని,గ్రామ స్థాయి బి.ఎల్.ఏ.లని ముదినేపల్లి మండల బి.ఎల్.ఏ.బి.బి.వి.నరసింహారావు నియమిస్తారని,గ్రామ స్థాయి బి.ఎల్.ఏ.లు చేయవలసినముఖ్యమైన విధులను వివరిస్తూ,ఓటరు జాబితా పరిశీలన చేసి కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన లేదా ఊరు విడిచి వెళ్ళిన వారి పేర్ల తొలగింపు మరియు తప్పుల సవరణలు చెయ్యాలని,క్షేత్రస్థాయి పరిశీలన (వెరిఫికేషన్) ప్రభుత్వ బి.ఎల్.ఓ. (బూత్ లెవెల్ ఆఫీసర్ ) తో కలిసి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించడం,?అభ్యంతరాలను దాఖలు చేయటం, జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే, గ్రామస్థాయి బి.ఎల్.ఏ.మండల బి.ఎల్.ఏ.కి ముదినేపల్లి బి.జే.పీ.పార్టీ కార్యాలయంలో అందించటం, బి.జే.పీ.పార్టీ సీనియర్ నాయకులు కోటప్రోలు కృష్ణ,మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మిలకు తెలియచేసి,ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ కి తెలియచేసి,ఏం.ఎల్.ఏ.ఆదేశాల ప్రకారంగా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించటం,

ఈ ?కార్యచరణ ప్రణాళికని 30 రోజుల లక్ష్యంగా నిర్వహించాలని,అందులో భాగంగా

మొదటి 3 రోజులు: గ్రామ స్థాయి బి.ఎల్.ఏ.లు ఓటరు జాబితా సమగ్ర పఠనం చెయ్యాలని,

తదుపరి 15 రోజులు: ఇంటింటి సందర్శన చెయ్యాలని, మరియు ఓటర్ల ధృవీకరణ పత్రాలు పరిశీలించాలని,

మిగిలిన రోజులలో అభ్యంతరాల పరిష్కారం మరియు ఫారమ్-6, 7, 8 లపై పర్యవేక్షణ చెయ్యాలని,

మన ఓటు – మన హక్కు! ఓటరు జాబితాలోని సవరణ లపై గ్రామ బి.ఎల్.ఏ.లు మండల బి.ఎల్.ఓ. బి.బి.వి.నరసింహారావు కి తెలియ చేయాలని, గ్రామ బి.ఎల్.ఓ.లు విధిగా పత్రాలు ముదినే పల్లి మండల బి.జే.పీ.పార్టీ కార్యాలయం లో అప్పగించి, తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు.


## కామినేని అదేశాలతో జనతా వారధి ద్వారా ప్రజా సమస్యలు పై దృష్టి సారించిన కోటప్రోలు కృష్ణ

**ఏలూరు జిల్లా ముదినేపల్లి::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** కామినేని అదేశాలతో జనతా వారధి ద్వారా ప్రజా సమస్యలు పై దృష్టి సారించిన కోటప్రోలు కృష్ణ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజాసమస్యలు పరిష్కారం కోసం జనతా వారధి ని ప్రవేశపెట్టిన విషయం పై బి.జే.పీ.పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ ఆదేశానుసారం ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ అధ్యక్షతన కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ.ఆదేశాసానుసారం ముదినేపల్లి మండలంలో బి.జే.పీ.పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో బి.జే.పీ.పార్టీ చే ప్రజాసమస్యలు ఏం.ఎల్.ఏ.కామినేని దృష్టికి తీసుకువెళ్లి వారిద్వారా అధికారులకు తెలియపరచి పరిస్కారానికి మార్గదర్శకుడైన కోటప్రోలు కృష్ణ చేస్తున్న సేవలుపై ప్రజలు తమ సమస్యలుని అర్జీల రూపంలో వ్రాసి ఇస్తున్నారని, వారి సమస్యలు ఏం.ఎల్.ఏ.కామినేని దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయిస్తున్నామని,అందుకు నిదర్శనంగా మండలంలో బి.జే.పీ.కుటుంబ సభ్యులతో కలసి పర్యటన చేస్తున్నానని,కాకరవాడ శివారు గ్రామం దేవరం ఉ పగ్రామంలో మంచినీటి ఏద్దడితో త్రాగుటకు మంచినీరు లేక అవస్థలు పడుతున్నామని వ్రాత పూర్వకంగా వ్రాసి ఇవ్వగా ఈ సమస్యని ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి గ్రోవెల్ ఫ్యాక్టరీ వారి కి




తెలియచేసి దేవరం గ్రామ ప్రజలకు త్రాగుటకు మంచినీరుని అందించే ఏర్పాటు చేయడం జరిగింది అని జనతా వారధి ద్వారా మేలు జరిగినందుకు దేవరం ప్రజలు ధన్యవాదాలు తెలియచేశారని, మండల ప్రజల సమస్యలు బి.జే.పీ.పార్టీ మండలాధ్యక్షురాలైన సత్యవోలు నాగలక్ష్మి కిగాని,ముదినేపల్లి లోని బి.జే.పీ.పార్టీ కార్యాలయంలో గాని వ్రాత పూర్వకంగా వ్రాసి అందించిన ఎడల ఏం.ఎల్.ఏ.దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశాను సారం పరిష్కార దిశగా న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకొంటామని కోటప్రోలు కృష్ణ అన్నారు

## బాబోయ్ ఇవేం ఎండలు.. అప్పుడే 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు!



హైదరాబాద్, ఏప్రిల్ 9: ఏప్రిల్ నెలారంభంలోనే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 7 గంటల నుంచే భానుడు భగభగలాడుతున్నాడు. సాయంత్రం 5 గంటల వరకు సూర్యుడు ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. చాలా జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని దాదాపు 20 జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఆయా జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే మూడ్రోజులు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే ఈ సారి అన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు పేర్కొంది.నిన్న బుధవారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో అత్యధికంగా 41.6 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో 41.5 డిగ్రీలు, నల్లగొండ జిల్లా నేరడుగొమ్ములో 41.5 డిగ్రీలు, సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో 41.4 డిగ్రీలు, జనగామ జిల్లా పాలకుర్తిలో 41.2 డిగ్రీలు, వరంగల్ జిల్లా సంగెంలో 41.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైందని వెల్లడించింది. గురువారం కూడా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పగటి సమయంలో ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

ఏపీలో వాతావరణం ఇలా..

అటు ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణం చోటు చేసుకుంటుంది. మధ్యాహ్నం వరకు ఎంత తీక్షణంగా ఉంటుంది. సాయంత్రం నాటికి వానలు కురుస్తున్నాయి. బుధవారం తూర్పుగోదావరిలోని పలు ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదైంది. మరోవైపు రాయలసీమ జిల్లాల్లో ఎండ తీవ్రత, ఉక్కపోతతో జనాలు అల్లాడిపోతున్నారు. బుధవారం పల్నాడులో 42.2 డిగ్రీలు, చిత్తూరులో 42.1డిగ్రీలు, నంద్యాలలో 41.9డిగ్రీలు, కడపలో 41.8 డిగ్రీలు, అనంతపురంలో 41.7 డిగ్రీలు, కర్నూలులో 41.6 డిగ్రీలు, ప్రకాశం జిల్లాలో 41.5 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## మోహన్ బాబుపై తొందరపాటు చర్యలు వద్దు: హైకోర్టు

**అమరావతి, ఏప్రిల్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విద్యార్థి నాయకుడి కిడ్నాప్ కేసులో తదుపరి విచారణ జరిపే వరకు ప్రముఖ సినీ నటుడు ఎం. మోహన్ బాబుపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని తిరుపతి పోలీసులను ఏపీ హైకోర్టు ఆదేశించింది. కేసు సీడీని తమ ముందు ఉంచాలని వారికి కోర్టు స్పష్టం చేసింది. విద్యార్థి నాయకుడి కిడ్నాప్‌నకు సంబంధించి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా తమపై నమోదైన కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని ఏపీ హైకోర్టులో మోహన్ బాబు పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు ఈ మేరకు పోలీసులను ఆదేశించింది.ఇంతకీ ఏం జరిగిందంటే.. ?ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి సమీపంలోని మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూళ్లు చేస్తుందంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సదరు యూనివర్సిటీకి వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద విద్యార్థి సంఘాలు నేతలు ఆందోళనకు పిలుపునిచ్చారు. దీంతో విద్యార్థి సంఘం నేతలు వినోద్, అక్బర్లను మోహన్ బాబు యూనివర్సిటీకి చెందిన బోన్సర్లు బలవంతంగా ఎత్తుకెళ్లారు. ఈ నేపథ్యంలో మరో విద్యార్థి సంఘం నేత తిరుపతి పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి.. విద్యార్థి సంఘం నేతల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం విద్యార్థి సంఘం నేతలను పోలీసులు రక్షించారు. బౌన్సర్లతోపాటు వారి వాహనాలను తిరుపతి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మోహన్ బాబుతోపాటు పలువురిపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన ఈ ఏడాది ఫిబ్రవరి తొలి వారంలో జరిగింది.

## కొండపల్లి తెలుగు యువత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వసంత జన్మదిన వేడుకలు..

ముఖ్య అతిధులుగా హాజరైన చైర్మన్ చిట్టిబాబు, జంపాల సీతారామయ్య..




**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 09(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కొండపల్లి పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, మున్సిపల్ చైర్మన్ మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు హాజరయ్యారు. కేక్ కట్ చేసి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ఆదరణతో మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి సంక్షేమానికి చేస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఒకరికొకరు కేక్ తినిపించి అభిమాన నేత జన్మదిన శుభాకాంక్షలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కరిమికొండ బాలాజీ, తెలుగు యువత మహమ్మద్ మెహబూబ్, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి అప్సర్, మైలవరం మైనార్టీ అధ్యక్షులు హైదర్, ఇబ్రహీంపట్నం సొసైటీ అధ్యక్షులు కోయా నెహ్రూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో పాలడుగు కుటుంబ సభ్యుల అన్న సమారాధన..

పాలడుగు వెంకట్, ఎమ్మెల్యే వసంత జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజ అభిషేకాలు..



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 09(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కొండపల్లి బి కాలనీ వద్ద ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం లో పాలడుగు దుర్గాప్రసాద్, పాలడుగు జోత్స్న కుటుంబ సభ్యులతో కలిసి అన్న సమారాధన నిర్వహించారు. గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, పాలడుగు దంపతుల కుమారుడు వెంకట్ జన్మదిన సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక అభిషేకాలు, మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా అన్నం సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు దగ్గరుండి అన్నం వడ్డించారు. సాయిబాబా ఆశీస్సులతో ఎమ్మెల్యేకు మరియు పాలడుగు వెంకట్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అడపా వెంకయ్య, గుడి ధర్మకర్త పామర్తి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



క్రైం కౌంటర్
సినిమా





## వార్నీ..! ఈ నటుడి భార్య ఈమేనా..!!

నటుడు సంపత్ రాజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం టాలీవుడ్ లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా దూసుకుపోతున్నాడు ఈ వర్సటైల్ యాక్టర్. సహాయక పాత్రలే కాదు విలన్ గానూ నటిస్తూ మెప్పిస్తున్నాడు. ప్రభాస్ హీరోగా నటించిన మిర్చి సినిమాతో సంపత్ రాజ్ కు మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమాలో విలన్ గా ఆకట్టుకున్నాడు. అయితే ఆయన ఫ్యామిలీ గురించి చాలా మందికి తెలియక పోవచ్చు. ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో రాణిస్తున్న సంపత్ రాజ్ మాజీ భార్య ఓ నటి.. అంతే కాదు ఆమె చాలా పాపులర్ నటి కూడా.. ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించారు.. తెలుగు, తమిళ్ భాషల్లో నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఆమె. ఆ నటి మరెవరో కాదు రఘువరన్ బీటెక్ సినిమాలో ధనుష్ కు తల్లిగా నటించి మెప్పించిన శరణ్య.

తమిళ్ తోపాటు తెలుగులోనూ పలు సినిమాల్లో నటించి మెప్పించారు శరణ్య. ముఖ్యంగా ఆమె హీరో, హీరోయిన్ తల్లి పాత్రల్లో అద్భుతంగా నటించి మెప్పించారు. అయితే ఆమె నటుడు సంపత్ రాజ్ ను పెళ్లి చేసుకున్నారు. ఆతర్వాత ఈ ఇద్దరూ విడిపోయారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంలోని ముఖ్యమైన ఘట్టాల గురించి, ముఖ్యంగా తన విడాకులు, సింగిల్ పేరెంట్‌గా తన కూతురిని పెంచిన అనుభవాల గురించి వివరంగా పంచుకున్నారు. తన కూతురు తన జీవితంలో ఎంత కీలకమో వివరిస్తూ, ఆమె తనకు "సాలిడ్ సపోర్ట్" అని, ఆమె మద్దతు లేకుంటే తాను నటుడిగా ఈ స్థాయికి రాలేనని అన్నారు. ఒకవేళ ఆ మద్దతు లేకపోతే తాను తిరిగి తన అడ్వర్టైజింగ్ ఉద్యోగానికే వెళ్ళిపోయి ఉండేవాడినని ఆయన అన్నారు.

సంపత్ రాజ్ తన కూతురు నాలుగు సంవత్సరాల వయసులో తన సంరక్షణలోకి వచ్చిందని, అప్పుడే తాను విడాకులు తీసుకున్నానని తెలిపారు. నటుడిగా మారాలనే తన కోరిక, విడాకుల సమయం, కూతురు బాధ్యతలు స్వీకరించిన సమయం ఒకేసారి వచ్చాయని వివరించారు. ప్రస్తుతం సంపత్ రాజ్ కూతురు 25 ఏళ్ల వయస్సులో ఉంది. ఆమె మెల్‌బోర్న్, ఆస్ట్రేలియాలో మాస్టర్స్ పూర్తి చేసి అక్కడే ఓ హాస్పటల్ లో పని చేస్తుందని తెలిపాడు. అలా తన మాజీ భార్యతో విడిపోవడం అనేది గొడవలు జరిగి కాదని సంపత్ రాజ్ స్పష్టం చేశారు. తాము ఇప్పటికీ మాట్లాడుకుంటామని, తమ కూతురు తన తల్లిని కలుస్తుందని, తన మాజీ భార్య తన ఇంటికి కూడా వస్తుందని ఆయన పేర్కొన్నారు.



## రోజూ బూడిద గుమ్మడి కాయ జ్యూస్ తాగుతున్నారా..?



బూడిద గుమ్మడికాయ జ్యూస్ ఈ మధ్యకాలంలో చాలా ట్రెండీగా మారింది. ఆరోగ్యం కోసం చాలామంది దీన్ని ఉదయాన్నే పడిగడుపున తాగుతున్నారు. అయితే, దీని వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలు, సురక్షితమైన వినియోగం గురించి అవగాహన ఉండటం చాలా ముఖ్యమంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. అన్ని కూరగాయలలో యాంటీ-న్యూట్రియంట్స్ ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఇవి శరీరంలో విటమిన్ శోషణ, జీర్ణక్రియను ప్రభావితం చేయవచ్చు. బూడిద గుమ్మడికాయలో ఆక్సిలేట్స్ అనే యాంటీ-న్యూట్రియంట్ అధికంగా ఉంటుంది. సుమారు 300-400 గ్రాముల బూడిద గుమ్మడికాయ ముక్కల నుండి తీసిన 200-300 ఎశ్రీ పచ్చి జ్యూస్‌లో ఆక్సిలేట్ల సాంద్రత చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ అధిక ఆక్సిలేట్ కంటెంట్ మనం ఆహారం ద్వారా తీసుకునే కాల్షియంతో కలిసి కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశాన్ని పెంచుతుందని పేర్కొంటున్నారు. ఇది అందరికీ రాకపోయినా, కొంతమందిలో ఆరోగ్య సమస్యలను సృష్టించగలదు. అందుకే, పడిగడుపున పచ్చి జ్యూస్ తాగడం అనేది అందరికీ సరైనది కాదని హెచ్చరిస్తున్నారు.

సురక్షితమైన వినియోగ మార్గాలు:

ఆక్సిలేట్ కంటెంట్‌ను తగ్గించడానికి బూడిద గుమ్మడికాయను ఉడకబెట్టి లేదా కొద్దిగా వేగించి జ్యూస్ చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఇలా చేయడం వల్ల దానిలోని యాంటీ-న్యూట్రియంట్ ప్రొఫైల్ తగ్గి, విటమిన్లు -- ఖనిజాలు శరీరానికి మంచిగా అందుతాయి. పచ్చి కూరగాయల జ్యూస్‌లు దీర్ఘకాలంలో చెడు ప్రభావాలు చూపవచ్చని పేర్కొంటున్నారు..

డిటాక్స్ జ్యూస్‌ల వాస్తవాలు:

శరీరాన్ని డిటాక్స్ చేస్తుందని చెప్పి అనేక రకాల జ్యూస్‌లను ప్రచారం చేస్తున్నారు. అయితే, కిడ్నీలు, లివర్, లింఫాటిక్ సిస్టం, చర్మం వంటి మన శరీర అవయవాలు సహజంగానే శరీరాన్ని డిటాక్స్ చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. డిటాక్స్ జ్యూస్‌లు అనేది ఒక స్కామ్ అని, శరీరానికి నిజంగా ఏదైనా సమస్య ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలని, జ్యూస్‌లు తాగడం వల్ల లాభం లేదని సూచిస్తున్నారు.

సరైన జీవనశైలి, అంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం ద్వారా శరీరం దాని డిటాక్సిఫికేషన్ ప్రక్రియను సమర్థవంతంగా చూసుకుంటుందని గుర్తుచేస్తున్నారు. చాలా మంది జ్యూస్ తాగిన వెంటనే చురుకుగా ఉన్నట్లు భావిస్తారని, అది కేవలం శరీరానికి లభించే విటమిన్లు ఖనిజాల తాత్కాలిక ప్రభావం మాత్రమేనని పేర్కొంటున్నారు..

పండ్లు, కూరగాయల జ్యూస్‌ల మధ్య వ్యత్యాసం:

పండ్ల జ్యూస్‌ల విషయంలో ఆక్సిలేట్ల సమస్య అంతగా ఉండదని, పండ్లు పండిన కొద్దీ వాటిలోని యాంటీ-న్యూట్రియంట్ ప్రొఫైల్ తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటిపండు దీనికి ఒక ఉదాహరణ. అయితే, ఏదేమైనా పండ్ల జ్యూస్‌ల కంటే పండ్లను నేరుగా తినడం మరింత ప్రయోజనకరమని పేర్కొంటున్నారు.

ఇది కూడా ముఖ్యం.. క్యాలరీల లెక్కింపు చాలామందికి గందరగోళంగా ఉంటుందని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. క్యాలరీలు అనేది మనం తీసుకునే ఆహార శక్తిని కొలవడానికి ఒక కొలమానం మాత్రమే. క్యాలరీల గురించి లోతైన జ్ఞానం లేనివారు పోర్షన్ కంట్రోల్ ద్వారా కూడా తమ ఫిట్‌నెస్ లక్ష్యాలను చేరుకోవచ్చు.. శరీరానికి ఎంత ఆహారం అవసరమో అర్థం చేసుకుని, తగిన మోతాదులో తినడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. బూడిద గుమ్మడి జ్యూస్ లేదా మరే ఇతర కూరగాయల జ్యూస్‌లను పచ్చిగా, ఖాళీ కడుపుతో తాగేటప్పుడు జాగ్రత్త వహించాలి. యాంటీ-న్యూట్రియంట్లను తగ్గించడానికి వాటిని ఉడకబెట్టి లేదా వండుకుని తీసుకోవడం మంచిది. ఏమైనా సమస్యలతో బాధపడుతున్నా.. సందేహాలున్నా.. ఆరోగ్య నిపుణులను సంప్రదించడం ముఖ్యం..

## చిన్నగా ఉన్నాయని చులకనగా చూడొద్దు.. జబర్దస్త్ పవర్..



ఈ రోజుల్లో సూపర్ ఫుడ్స్ గురించి చాలా చర్చ జరుగుతోంది. బయట దొరికే నాలుగు, ఐదు రకాల పదార్థాల నుంచి పొందే ఆరోగ్య ప్రయోజనాలను ఒకే ఒక్క పదార్థం అందిస్తే దానిని సూపర్ ఫుడ్ అంటారు. అటువంటి కోవకే చెందినదే చియా గింజలు. మెక్సికో మూలాలున్న ఈ గింజలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. ప్రత్యేకించి ఓట్స్‌తో కలిపి లేదా నానబెట్టి తీసుకోవడం ద్వారా చాలా కుటుంబాలు వీటిని వినియోగిస్తున్నాయి. చియా గింజల్లో పోషకాలు దట్టంగా నిక్షిప్తమై ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్, విటమిన్స్, ఫైబర్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి శరీరానికి అవసరమైన ఎన్నో కీలక పోషకాలు ఒకేసారి లభిస్తాయి.

ఈ అరుదైన పోషకాల కలయికే చియా గింజలను సూపర్ ఫుడ్‌గా మార్చింది. రోజుకు కనీసం రెండు నుండి మూడు స్పూన్ల చియా గింజలను ఏదో ఒక రూపంలో తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటిని పొడి చేసి కూరల్లో కలుపుకోవచ్చు.. రొట్టెల్లో వాడవచ్చు లేదా ఓట్స్‌తో పాటు ఉడికించి తీసుకోవచ్చు.

చియా సీడ్స్ ఆరోగ్య ప్రయోజనాలు:

జీర్ణక్రియ మెరుగుదల: చియా గింజల్లో అధిక స్థాయిలో ఫైబర్ ఉంటుంది. ఈ పీచు పదార్థం జీర్ణ వ్యవస్థను శుభ్రపరుస్తుంది.. ఆహారంలో ఉండే కొలెస్ట్రాల్‌ను శరీరం శోషించుకోకుండా చూస్తుంది. చియా గింజల్లో కరిగే, కరగని రెండు రకాల ఫైబర్స్ ఉంటాయి. ఇవి ప్రేగు కదలికలను (పెరిస్టాల్టిక్ మూవ్‌మెంట్) ప్రోత్సహిస్తాయి. తద్వారా మలబద్ధకం, పైల్స్, అసిడిటీ, గ్యాస్ వంటి సమస్యలు రాకుండా నివారిస్తాయి. దీర్ఘకాలంలో అల్సర్ ఫార్మేషన్ అవకాశాలను తగ్గిస్తాయి. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు: చియా గింజల్లో "క్వెర్సెటిన్" వంటి ప్రత్యేక యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఉత్పత్తయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఫ్రీ రాడికల్స్ కణాలను దెబ్బతీసి, ఎముకలు, కండరాలు, అంతర్గత అవయవాలు, చివరికిలను కూడా ప్రభావితం చేస్తాయి. దీనివల్ల ఆటోఇమ్యూన్ డిజార్డర్లు (సోరియాసిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్,వంటివి పెరుగుతున్నాయి. చియా గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు ఈ ఫ్రీ రాడికల్స్‌ను ఎదుర్కొని, అంతర్గత అవయవాల నష్టాన్ని, శరీరంలో వాపును తగ్గిస్తాయి.

ఎముకల ఆరోగ్యం: చియా గింజలు ఎముకలకు చాలా మంచివి. వీటిలో ఫాస్ఫరస్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి మినరల్స్ ఉంటాయి. ఈ పోషకాలు బోన్ మినరల్ డెన్సిటీని మెయింటైన్ చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. చియా గింజలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకలు తొందరగా బలహీనపడవు.

గుండె ఆరోగ్యం: చియా గింజల్లో (ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్) ఉంటుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది(చెడు) కొలెస్ట్రాల్ మెటబాలిజాన్ని పెంచి, యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో శరీరంలో బ్లాకేజీలు ఏర్పడకుండా సహాయపడుతుంది. తద్వారా గుండెకు చాలా మంచిది.

రక్తంలో చక్కెర నియంత్రణ -- డయాబెటిస్: చియా గింజలు నెమ్మదిగా జీర్ణం అవుతాయి. వాటి గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. ఈ నెమ్మది జీర్ణక్రియ వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా విడుదల అవుతాయి. తద్వారా చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇది ఇన్సులిన్ రెసిస్టెన్సీని తగ్గించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడం ద్వారా డయాబెటిస్‌ను నియంత్రించడంలో పరోక్షంగా సహాయపడుతుంది.

కణజాల -- మృదులాస్థి ఆరోగ్యం: శరీరంలోని మృదు కణజాలాలైన మోకాళ్ళలోని మృదులాస్థి (కార్టిలేజ్), వెన్నెముకలోని డిస్క్‌ల ఆరోగ్యాన్ని మెయింటైన్ చేయడంలో చియా గింజలు చాలా సమర్థవంతంగా పనిచేస్తాయి.

ఈ విధంగా చియా గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కొత్తగా ప్రయత్నించాలనుకునే వారికి ఇది ఒక గొప్ప ఎంపిక. ప్రతిరోజూ 2-3 స్పూన్ల చియా గింజలు ఏదో ఒక రూపంలో తీసుకోవడం ద్వారా అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు..

## ఢిల్లీ క్యాపిటల్స్‌ను ముంచిన ఐపీఎల్ రూల్..



ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో కేవలం 1 పరుగు తేడాతో ఢిల్లీ ఓడిపోయింది. అయితే, ఈ ఓటమికి కేవలం ఆటగాళ్ల ప్రదర్శన మాత్రమే కాదు, ఐపీఎల్‌లోని ఒక విచిత్రమైన నియమం కూడా కారణమని ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మాజీ క్రికెటర్లు సైతం ఈ నిబంధనపై మండిపడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ 10వ ఓవర్లో ఒక వింత సంఘటన జరిగింది. నితీష్ రాణా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఎల్బీడబ్ల్యూ అప్పీల్ రావడంతో అంపైర్ అవుట్ ఇచ్చాడు. అయితే, ఆ సమయంలో రాణా ఒక పరుగు పూర్తి చేశాడు. కానీ నితీష్ రాణా రివ్యూ తీసుకోగా, బంతి గ్లోవ్స్‌కు తగిలిందని తేలింది. డీఆర్‌ఎస్‌లో అంపైర్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని నాటౌట్ ప్రకటించాడు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. ఐసీసీ నియమం ప్రకారం అంపైర్ అవుట్ అని వేలు ఎత్తగానే ఆ బంతి డెడ్ అయినట్లు లెక్క. దీంతో రాణా తీసిన ఆ ఒక్క పరుగును స్కోరు బోర్డులో చేర్చలేదు. ఒకవేళ ఆ రన్ ఇచ్చి ఉంటే మ్యాచ్ టై అయ్యేది లేదా ఢిల్లీ గెలిచేది. ఈ నిబంధనను మార్చాలని ఎప్పటి నుంచో మొత్తుకుంటున్నా, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ పట్టించుకోకపోవడం ఇప్పుడు ఢిల్లీకి శాపంగా మారింది. కేవలం రూల్ మాత్రమే కాదు, ఆఖరి ఓవర్లో డేవిడ్ మిల్లర్ తీసుకున్న నిర్ణయం కూడా అందరినీ విస్మయానికి గురిచేసింది. ఢిల్లీ గెలవాలంటే చివరి ఓవర్లో 13 పరుగులు కావాలి. మిల్లర్ అప్పటికే మంచి ఊపులో ఉన్నాడు. చివరి రెండు బంతులకు 2 పరుగులు అవసరమైన దశలో.. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన ఐదో బంతిని మిల్లర్ ఆడాడు. కానీ విచిత్రంగా ఆయన పరుగు తీయడానికి నిరాకరించాడు. తనే స్ట్రైకింగ్‌లో ఉండి చివరి బంతికి ఫోర్ లేదా సిక్స్ కొట్టి గెలిపించాలనే అతివిశ్వాసంతో ఆయన పరుగు తీయలేదు. కనీసం ఆ రన్ తీసుంటే స్కోరు సమమయ్యేది. చివరి బంతికి 2 పరుగులు కావాలి. మిల్లర్ కనీసం బంతిని తాకలేకపోయాడు. కనీసం బై రన్ తీసి మ్యాచ్‌ను టై చేద్దామని నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న కుల్దీప్ యాదవ్ వేగంగా పరిగెత్తాడు. కానీ వికెట్ కీపర్ జోస్ బట్లర్ అప్రమత్తంగా ఉండి కుల్దీప్‌ను రన్ అవుట్ చేశాడు. దీంతో గెలుపు ముంగిట ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క పరుగు తేడాతో ఓటమిని చవిచూసింది. 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చివరి వరకు పోరాడినప్పటికీ, అదృష్టం ఢిల్లీ వైపు లేదు. ఈ మ్యాచ్ ఫలితం తర్వాత ఐపీఎల్ నిబంధనలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అంపైర్ తప్పుడు నిర్ణయం వల్ల ఒక పరుగు కోల్పోవడం ఏ రకమైన న్యాయమని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ప్రముఖ స్టాండప్ కమెడియన్ అభిజిత్ గంగూలీ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. ఆటగాళ్ల కష్టానికి ఫలితం దక్కకుండా ఇలాంటి సాంకేతిక నిబంధనలు అడ్డురావడం క్రికెట్ స్ఫూర్తికే విరుద్ధమని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In